సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి ...
శుక్రవారం 21 ఫిబ్రవరి 2025 , పేజీలు 05
అదిలాబాద్ - మంచిర్యాల


సూర్య
www.suryaa.com
★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్

# నిర్మాణ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి



**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**


**మంచిర్యాల ప్రతినిధి,,సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని చున్నంబట్టివాడలో చేపట్టిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, ఐ.బి. చౌరస్తాలో కొనసాగుతున్న ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మట్లాడుతూ. ప్రభుత్వం ప్రజలకు మరింత వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు, సిబ్బంది సంఖ్య మెరుగుపరిచే ఆలోచనతో ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలతో పాటు అన్ని రకాల మెరుగైన వైద్య సేవలను ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కొరకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలో చేపట్టిన నిర్మాణ అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ద్వారా ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందని, 225 పడకలతో మాత శిశు, 425 పడకలతో ప్రభుత్వ అసుపత్రి కలిపి నిర్మించడం జరుగుతుందనని తెలిపారు. నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం కొరకు ఈ ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా స్థానికంగా ఇక్కడే పూర్తి స్థాయిలో అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని సందర్శించి ప్రజాపాలన సేవా కేంద్రాలు, కార్యాలయ రిజిస్టర్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### ఎమ్మెల్సీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు

# పటిష్ట చర్యలు చేపట్టాలి .. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**
ఎమ్మెల్సీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయం, ఎన్టీఆర్ స్టేడియం పక్కనున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని టీచర్స్, గ్రాడ్యుయేషన్ పోలింగ్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల మెటీరియల్, బ్యాలెట్ బాక్సులు, ఓటింగ్ మెషీన్లు, ఇతర అవసరమైన సామగ్రి సమయానికి అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే



అధికారులకు తగిన సూచనలు అందించాలని, వారికి పూర్తి అవగాహన కల్పించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో వృద్ధులు, దివ్యాంగులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల నిర్వహణ జరగాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, తాసిల్దారులు రాజు, సంతోష్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### అమంచిర్యాల జిల్లాలో సి సి కెమెరాల వ్యాపారం ముసుగులో

# సాగుతున్న గంజాయి ముఠా గుట్టు రట్టు

**- 22 మంది పైన కేసు నమోదు.సుమారు 11లక్షల 75 వేల రూపాయలు గల**
**- 23.5 కిలోల గంజాయి పట్టివేత**
**- రామగుండం సి పి శ్రీనివాస్.**

**మంచిర్యాల టౌన్,ఫిబ్రవరి 20,సూర్య మేజర్ న్యూస్**
మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో సి సి కెమెరాల వ్యాపారం ముసుగులో సాగుతున్న గంజాయి ముఠా గుట్టు రట్టు చేసిన పోలీసులు. 22 మంది పైన కేసు నమోదు చేశారు. పట్టుకున్న



గంజాయి 23.5 కిలోలు. దాని విలువ సుమారు 11లక్షల 75 వేల రూపాయలుగా తెలిపారు. రామగుండము సి.పి శ్రీనివాస్ తెలిపిన విరాలలోకి ప్రకారం ఇరుగురాళ్ల సతీష్ కుమార డ్రైవరుగా పన చేస్తూ,వచ్చిన డబ్బులు జల్సాలకు సరిపోకపోవడంతో అక్రమ మార్గంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని,తన స్నేహితుడు ప్రవీణ్‌తో గంజాయి అక్రమ రవాణా,సరఫరా,నిల్వ,



అమ్మకం గురించి చెప్పగా,సీలేరు వద్ద తక్కువ ధరకు ఎండు గంజాయి దొరుకుతుంది అన్నారు. ఇంతకముందు కూడా తాను మంచిర్యాల లో గంజాయి తాగే యువకులకు సరఫరా చేశాను ప్రవీణ్ సతీష్‌తో చెప్పాడు. అక్కడ గంజాయి పెద్ద మొత్తంలో కొనుగోలు చేసి మంచిర్యాలకు తీసుకువచ్చి తన సిసి కెమెరాల షాప్ గోదాంలో పెట్టి,ఎక్కువ ధరకు అమ్మడం వల్ల త్వరగా తక్కువ కాలంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అని ఇద్దరు ప్లాన్ వేశారు అని సిపి తెలిపారు. 2024 డిసెంబర్ నెల లో ప్రవీణ్,సతీష్ వీరికి తెలిసిన గంజాయి తాగే అలవాటు ఉన్న స్నేహితులు గద్దెరాగడి రాజు,మహమ్మద్ సమీర్, కృష్ణ చైతన్య, భీమ అనుదీప్,సోహెల్,కోటురి సాయి,మహమ్మద్ అబ్దుల్ ఉబెద్, అర్జున్ చౌహాన్,మహమ్మద్ అజీజ్, జాడీ రాఘవ,గూడూరు రాము,షక్ అతహర్, షేక్ సమీర్,రాజు భార్య శృతి, తగరపు వినయ్, శ్రీధర్, షేక్, మున్నీ, రామాలయం ...( మిగితా..2లో )

### వేసవిలో త్రాగునీటి ఇబ్బందులు లేకుండా

# సమగ్ర ప్రణాళిక రూపొందించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆదిలాబాదు ఉమ్మడి జిల్లా ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్ 25 :**
వేసవి కాలం సమీపిస్తున్నందున జిల్లాలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)



దీపక్ తివారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్ లత కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, గ్రామీణ ఉపాధి హామీ పథకం అధికారులతో వేసవిలో త్రాగునీటి ప్రణాళిక, ఉపాధి హామీ పనుల ప్రారంభం, ఇందిరమ్మ ఇండ్లు పైలట్ గ్రామాలలో పనుల ప్రారంభం అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలం సమీపిస్తున్నందున జిల్లాలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీలో మిషన్ భగీరథ ద్వారా నీరు అందించాలని, పథకంలో ఏమైనా మరమ్మత్తులు, పైప్ లైన్ల లీకేజీలు, మోటార్ల మరమ్మత్తులను గుర్తించి



వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏజెన్సీ మండలాలైన తిర్యాణి, లింగాపూర్, జైనూర్, కెరమెరి, సిర్పూర్ (యు) మండలాలలోని ఆవాస ప్రాంతాలకు త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రత్యామ్నాయంగా చేతిపంపుల చేపట్టాలని తెలిపారు. త్రాగునీటి వనరులను గుర్తించాలని, అవసరం ఉన్న ప్రాంతాలలో గ్రామ పంచాయితీ ట్రాక్టర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని, మిషన్ భగీరథ అధికారులు సమన్వయంతో పని చేసి గత అనుభవాల దృష్ట్యా వేసవిలో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని తెలిపారు. వ్యవసాయ పనులు ముగిసినందున కూలీలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించాలని, ప్రతి గ్రామపంచాయతీ నుండి 100 రోజులకు తక్కువ కాకుండా పని కల్పించాలని, ఆ దిశగా ఉపాధి హామీ సిబ్బందికి అవగాహన కల్పించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు పైలట్ గ్రామాలలో ఎంపికైన లబ్ధిదారులకు ఇండ్లు, ప్రతి మండల కేంద్రంలో ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, గ్రామీణ ఉపాధి హామీ సిబ్బంది, గృహ నిర్మాణ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి శ్రీ పథకం క్రింద ఎంపికైన పాఠశాలల అభివృద్ధికి చర్యలు

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**

**ఆదిలాబాదు ఉమ్మడి జిల్లా ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో ప్రధానమంత్రి శ్రీపథకం కింద ఎంపికైన ఆదర్శ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ విద్యాలయాలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలలో అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఇన్చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి ఈ. గమ్మనియల్‌తో కలిసి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారులు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ లతో పాఠశాలలలో చేపట్టే కార్యకలాపాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎంపికైన పాఠశాలలలో శాశ్వత ప్రాతిపదికన చేపట్టిన మౌలిక వసతులు, త్రాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్మాణం, బాలికల మూత్రశాలల నిర్మాణం, ప్రహరీ గోడల నిర్మాణాల పనులను త్వరగా పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా సిద్ధం



చేసి వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు. విద్యార్థులకు పూర్తి స్థాయి సౌకర్యాల నడుమ నాణ్యమైన విద్య బోధన అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో జిల్లాలో మంజూరైన పాఠశాలల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్ పై విద్యార్థులకు పాఠశాలలలో కమిటీలు ఏర్పాటు చేయాలని, తరగతులు మెటీరియల్స్ కొనుగోలు చేయాలని, పాటలు, నృత్యం, క్రీడ పోటీలు నిర్వహించాలని తెలిపారు. పాఠశాలలలో సి. సి. కెమెరాలు ఏర్పాటు, భద్రత, రక్షణ పై చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల సంక్షేమంపై ఫ్లెక్సీలు, గోడ వ్రాతలు చేపట్టాలని తెలిపారు. పాఠశాలలో రాజ్యాంగంపై అవగాహన, గ్రీవెన్స్ బాక్సులు ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు వ్యక్తిగత రక్షణకై 3 నెలల పాటు కరాటే శిక్షణ అందించాలని, పర్యావరణ అవగాహన కొరకు విద్యార్థులను సమీప అటవీ, గార్డెన్ లకు తీసుకువెళ్లాలని, పర్యావరణాన్ని రక్షించేందుకు చేపట్టవలసిన కార్యక్రమాలపై వివరించాలని, సైన్స్ ల్యాబ్ తీసుకువెళ్లాలని తెలిపారు. గ్రీన్ పథకంలో భాగంగా పాఠశాలలో మొక్కలు నాటడం, సంరక్షించడం పై చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు ఆబిద్ అలీ, మధుకర్, శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### పత్తి కొనుగోలు పూర్తి అయ్యే వరకు

# ప్రక్రియ కొనసాగుతుంది

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**



జిల్లాలో పత్తి కొనుగోలు పూర్తి అయ్యే వరకు ప్రక్రియ కొనసాగుతుందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియ ముగిసే వరకు కొనసాగుతుందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. ప్రభుత్వం, అధికార యంత్రాంగం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని తెలిపారు. ఆధార్ వెరిఫికేషన్లో ఓ.టి.పి. ప్రక్రియలో సర్వర్ డౌన్ ఉన్న కారణంగా పత్తి కొనుగోలు నిలిపివేయడం జరిగిందని, ప్రస్తుతం సర్వర్ రిస్టోర్ ప్లానింగ్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. జిల్లాలో పత్తి సాగు విస్తీర్ణం వివరాల ప్రకారం రైతుల నుండి పత్తి కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలులో ఇబ్బందులు తలెత్తకుండా రైతుల నుండి టోకెన్ పద్ధతిన పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులు సహకరించాలని తెలిపారు. ప్రభుత్వం కనీస మద్దతు ధరతో రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని, తేమ శాతం నిబంధనలకు లోబడి ఉండేలా రైతులు చూసుకోవాలని తెలిపారు.కౌలు రైతుల సంక్షేమంలో భాగంగా వ్యవసాయ, మార్కెటింగ్ అధికారుల సమన్వయంతో సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

### మంచిర్యాల జిల్లాలో సి సి కెమెరాల వ్యాపారం ముసుగులో సాగుతున్న గంజాయి ముఠా గుట్టు రట్టు.

**- రామగుండం సి పి శ్రీనివాస్**

**మొదటి పేజీ తరువాయి...**

రాకేష్, అల్మేకర్ శ్యామ్,చింటూ లు ప్రవీణ్ యొక్క సిసి కెమెరా షాప్ వద్ద కలిసి ప్రణాళిక ప్రకారం గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ని సీలేరు నుండి గంజాయి నీ ఇక్కడికి తీసుకువచ్చి అమ్మాలని నిర్ణయించుకున్నారు.15 కిలోల ఎండు గంజాయి ని తెచ్చి,దాంట్లో ప్రవీణ్ వారికి కిలోకు 5000/- రూపాయల చొప్పున 75,000/- రూపాయలు తో బీజాపూర్-మేడారం-మంథని-గోదావరిఖని మీదుగా మంచిర్యాల కి తీసుకువచ్చారు.ఆ గంజాయి ని ప్రవీణ్ కు చెందిన సి సి కెమెరాల గోదాం నుండి మంచిర్యాల పరిసర ప్రాంతాల్లో గంజాయి తాగే యువకులకు చిన్న చిన్న ప్లాస్టిక్ కవర్ లలో ప్యాక్ చేసి ఒక్క ప్యాకెట్ కి 200 నుండి 300 ల రూపాయల చొప్పున సరఫరా చేశారు అని సి పి తెలిపారు.పోలీస్ సిబ్బంది గోదాం లో ఉన్న సీలేరు నుండి కొనుగోలు చేసి తెచ్చినా గంజాయి ని సిజ్ పోలీసు స్టేషను కి తరలించి, ముఠా పైన ఎన్ డి పి ఎస్ యాక్ట్ ప్రకారం మంచిర్యాల ఎస్ హెచ్ వో ప్రమోద్ కుమార్ సి ఐ అరెస్ట్ చేసి,కేసు నమోదు చేసారని సి పి తెలిపారు.ఈ సమావేశంలో పెద్దపల్లి డీసీపీ చేతన ,డీసీపీ అడ్మిన్ రాజు, ఏసీపీ స్పెషల్ బ్రాంచ్ రాఘవేంద్ర, ఏసీపీ మంచిర్యాల ప్రకాశ్,ఏసీపీ టాస్క్ ఫోర్స్ మల్ల రెడ్డి,సీఐ లు ప్రమోద్ ఇన్స్పెక్టర్ మంచిర్యాల ,టాస్క్ ఫోర్స్ సి.ఐలు రాజ్ కుమార్,రమేష్,టాస్క్ ఫోర్స్ ఎస్. ఐ లు లచ్చన్న ఉపేందర్ ,కిరణ్ కుమార్ ఎస్. ఐ మంచిర్యాల లు,సిబ్బంది పాల్గొన్నారు.

### విద్యపై దృష్టి సారించాలి

**.... ఐటీడీఏ పీఓ కుష్బూ గుప్తా**

**ఆసిఫాబాదు,సూర్య మేజర్ న్యూస్ :**

విద్యపై దృష్టి సారించాలని ఐటిడిఏ పీవో కుష్బూ గుప్తా విద్యార్థులకు సూచించారు. గురువారం కెరమెరి మండలంలోని బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఆశ్రమ పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు



చేసిన స్పోకెన్ ఇంగ్లీష్ ప్రోగ్రాం పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ రానున్న పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. మెనూ ప్రకారం పిల్లలకు భోజనం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 8వ తరగతి విద్యార్థులు ఇంగ్లీష్ మాట్లాడడం చూసి సంతోషం గా ఉందని స్పోకెన్ ఇంగ్లీష్ ప్రోగ్రాం ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. విద్యార్థులు సురక్షితమైన నీటిని తాగాలని అన్నారు. బోర్ వెల్ నీరు తాగడం వల్ల అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలు ఏజెన్సీలకు సొసైటీ కమీషన్, మార్కెట్ ఫీ చెల్లింపు- జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

2023-24 సంవత్సరం వానాకాలం, యాసంగి సీజన్లకు సంబంధించి ధాన్యం కొనుగోలు ఏజెన్సీలకు సొసైటీ కమీషన్, 1 శాతం మార్కెట్ ఫీ చెల్లించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్లో జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకలలతో కలిసి ధాన్యం కొనుగోలు ఏజెన్సీలకు సొసైటీ కమీషన్ అందించడం జరిగినది. డి.ఆర్.డి.ఎ.కు 1 కోటి 98 లక్షల 1 వేయి రూపాయలు, డి.సి.ఓ.కు 78 లక్షల 45 వేల రూపాయలు, డి.సి.ఎం.ఎస్.కు 2 కోట్ల 4 లక్షల 8 వేల రూపాయలు, మెప్మాకు 9 లక్షల 61 వేల రూపాయలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. మార్కెటింగ్ శాఖ వారికి 1 శాతం మార్కెట్ ఫీ 4 కోట్ల 74 లక్షల 29 వేల 282 రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. 2023-24 సంవత్సరం వానాకాలం, యాసంగి సీజన్లో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిబంధనలకు లోబడి రైతుల వద్ద నుండి ఆఖరి గింజ వరకు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఫ్యామిలీ బ్లూమ్ ముగింపు వేడుకలు

**మందమర్రి, ఫిబ్రవరి 20, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా ఫ్యామిలీ బ్లూమ్ ముగింపు వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఎం రమేష్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లలో విద్యను పెంపొందింపచేయడంతో పాటు వారిలో నైతిక విలువలను పెంపొందింప చేయడానికి ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పిల్లలు వారి తల్లిదండ్రులకు పాదపూజ చేశారు. వారికి తల్లిదండ్రుల మీద ఉన్న ప్రేమను చాటుకున్నారు. శ్రీ చైతన్య యాజమాన్యం కేవలం విద్యనే కాకుండా పిల్లల్లో నైతిక విలువలను కూడా పెంపొందింప చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా గొప్ప విషయం అని వారి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమం ను ఏర్పాటు చేసిన వీరిని పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు లు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ రవి, సి బ్యాచ్ ఇంచార్జ్ సంపత్, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇంచార్జిలు నూకల సునీత, ఆదితి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు వారి తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### మానసిక స్థితి బాగోలేక గడ్డి మందు తాగి వృద్ధురాలు మృతి

**తిర్యాణి ఫిబ్రవరి 20 సూర్య మేజర్ న్యూస్**

మానసిక స్థితి బాగోలేక గడ్డి మందు తాగి అంకతి రాజక్క(53 )అనే వృద్ధురాలు మృతి చెందిన సంఘటన తిర్యాణి మండలంలో చోటుచేసుకుంది తిర్యాణి ఎస్ఐ ఎంబడి శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం. గత నాలుగు రోజుల క్రితం మండలంలోని గోయగం గ్రామానికి చెందిన అంకతి రాజక్క(53 )అనే వృద్ధురాలు పురుగుల మందు సేవించి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న రాత్రి 10 గంటలకు మృతి చెందినట్లు తెలిపారు. రాజక్క తన మనవరాలి కి వివాహం కుదరడంతో గత 14 వ తారీకు శుక్రవారం రోజున తన కూతురు కుటుంబ సభ్యులతో మంచిర్యాలలో బట్టల కొనుగోలు కార్యక్రమానికి వెళ్లి అదే రోజు రాత్రి 9 గంటల బస్సు ఇంటికి తిరిగి వచ్చిందని రాజక్క ఇంటికొచ్చిన సమయంలో ఇంట్లో అన్నం లేకపోవడంతో తన భర్త అయిన రాజయ్యతో




గొడవపడి అలాగనే పడుకుందని 15వ తేదీ ఉదయం రాజక్క పడుకున్న మంచం దగ్గర పురుగుల మందు డబ్బా కనిపించడంతో భర్త రాజయ్య కుటుంబ సభ్యులను పిలిచి చెప్పడంతో కుటుంబ సభ్యులు రాజక్కను నిద్రలేపి మందు తాగావని అని ప్రశ్నించారని. ఆమె తగలేదని సమాధానం చెప్పడంతో నమ్మకం లేక తిర్యాని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యులు మందు తాగిన విషయం నిర్ధారించడంతో మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల ఆసుపత్రికి అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. ఆస్పత్రిలో చికిత్స పొందు నిన్న రాత్రి 10 గంటల సమయంలో రాజక్కా మృతి చెందినట్లు పేర్కొన్నారు. గతంలో రాజక్కకు రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్రమైన గాయం కావడంతో అప్పటినుండి ఆమె మానసిక స్థితి బాగోలేదని ప్రతి చిన్న విషయానికే గొడవ పడుతూ ఉండేదని తెలిపారు. మృతురాలి కోడలు అంకతి అనూష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

**- జిల్లా అదనపు కలెక్టర్**
## సభావాత్ మోతిలాల్



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 20, సూర్య మేజర్ న్యూస్:** దివ్యాంగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా అదనపు కలెక్టర్ సభావత్ మోతిలాల్ అన్నారు. బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి కళాభవన్ లో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల, సంక్షేమ శాఖ, అలింకో సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగులకు సహాయ ఉపకరణములను ఉచితంగా పంపిణీ చేసేందుకు అర్హులైన వారి ఎంపిక కార్యక్రమానికి బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదరపు కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగత్వ శాతం, అర్హతను బట్టి దివ్యాంగులకు అవసరమైన సహాయ ఉపకరణాలు అందించడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగులు ఈ కార్యక్రమానికి హాజరైన వారి వివరాలు నమోదు చేసుకున్నారని, ఎంపిక ప్రక్రియ పూర్తి అయిన తర్వాత అలింకో సంస్థ ద్వారా వారికి కావలసిన ఉపకరణములు త్వరలోనే అందజేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భోజనం, మజ్జిగతో పాటు త్రాగునీరు, హెల్ప్ డెస్క్ రిజిస్ట్రేషన్ రూరల్/అర్బన్ ప్రాంతాలకు చెందిన దాదాపు 300 మంది దివ్యాంగులు హాజరై తమ వివరాలు నమోదు చేసుకున్నారని తెలిపారు. లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం మండలాల వారికి ఈనెల 20వ తేదీన లక్షెట్టిపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శారీరక దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటర్ ట్రైసైకిల్, మూడు చక్రాల రిక్షా, వీల్ చైర్, చేతి కర్రలు, బధిరులకు (మూగ, చెవిటి) శ్రవణ యంత్రాలు, అందులకు ప్రత్యేక మొబైల్ ఫోన్లు, చేతి కర్రలు, మానసిక దివ్యాంగులకు ప్రత్యేక కిట్లు అందించడం జరుగుతుందని తెలిపారు. నిర్ణీత తేదీలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ బెల్లంపల్లి ప్రాజెక్టు సిడిపిఓ స్వరూప రాణి, సూపర్వైజర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల విద్యాధికారులు, ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి, జిల్లా బాలల సంరక్షణ అధికారి, డిహెచ్ఈడబ్ల్యూ, సంబంధిత అధికారులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

---

మంచి మనసున్న వారిని గెలిపిస్తే
# అభివృద్ధికి బాటలేస్తారు
**- రాష్ట్ర మంత్రి సీతక్క**

**జన్నారం, ఫిబ్రవరి 20, సూర్య మేజర్ న్యూస్ :** మంచి మనసున్న వ్యక్తులను గెలిపిస్తే అభివృద్ధికి బాటలేస్తారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. గురువారం జన్నారం మండల కేంద్రంలో గల పైడిపల్లి ఫంక్షన్ హాల్లో జరిగిన ఖానాపూర్ నియోజకవర్గం పట్టభద్రుల సన్నాహక సమావేశంలో ముఖ్యఅతిథిగా సీతక్క పాల్గొని మాట్లాడుతూ ఈనెల 27న జరగనున్న కరీంనగర్,



మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అల్ఫోర్స్ అధినేత, ఆపదలో ఉన్న వారిని ఆదుకొని అండగా నిల్చునే ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల మనసులను దోచుకుని వారి కష్టాలను కడతేర్చడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాడని కొందరు తమ పార్టీకి వస్తున్న ఆదరణను చూసి జీర్ణించుకోలేక లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అలాంటివారిని తాను పట్టించుకోబోమన్నారు. సాధారణ ఎన్నికల మాదిరిగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం ఓటు హక్కు ఉన్న ప్రతి వారి ఇంటికి వెళ్లి ఓటు వేయించే విధంగా ప్రతి కార్యకర్త సైనికుల్లాగా పని చేయాలని అన్నారు. కవ్వాల్ టైగర్ జోన్ లో విధులు నిర్వహిస్తున్న బాధ్యత గల అధికారులు లేనిపోని ఆంక్షలు విధించి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఇబ్బంది పెడుతున్న అధికారులపై చర్యలు తీసుకునే విధంగా తప్పకుండా చూస్తానని అన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే చూస్తూ ఊరుకోను - ఎమ్మెల్యే బొజ్జు పటేల్

ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎవరైనా ఇబ్బంది కలిగిస్తే చూస్తూ ఊరుకోబోనని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన పట్టభద్రుల సన్నాహక సమావేశంలో వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొని మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ ఎన్నిక రాష్ట్రంలోనే కాదు దేశంలోనే కీలకమైందని ప్రతి కార్యకర్త పట్టుదలతో పనిచేసే గెలుపే ధ్యేయంగా ముందుకు సాగాలన్నారు. కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలో గల చెక్పోస్టుల వద్ద రకరకాల ఆంక్షలు



విధించి అటవీ అధికారులు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తాను వైల్డ్ లైఫ్ డైరెక్టర్ గా ఉన్నాననే విషయాన్ని సైతం అధికారులు గుర్తించడం లేదని అన్నారు. ఈ విషయంలో అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని మునిపెన్నడూ లేని విధంగా ఈ సంవత్సరకాలం నుంచి అధికారులు లోకల్, నాన్ లోకల్ అనే పేరుతో చెక్ పోస్టుల వద్ద ఇబ్బందులు పెడుతూ సెస్ వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కొందరు అటవీ అధికారులు గత పాలకుల చెప్పుచేతల్లో నడుస్తూ ప్రభుత్వాన్ని బదనాం చేయాలనే ఆలోచనతోనే వ్యవహరిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఇప్పటికైనా వాటికి స్వస్తి పలికి ప్రజలకు అండగా ఉండాలని లేనిచో ఇక్కడి నుంచి వెళ్ళిపోవాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర గిరిజన కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ కోట్నాక తిరుపతి, ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రియాజుద్దీన్, కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జి ఆత్రం సుగుణ, ఖానాపూర్ మాజీ మునిసిపల్ చైర్మన్ రాజుర సత్యం, మండల కాంగ్రెస్ నాయకులు ముజాఫర్ అలీ ఖాన్, మిక్కిలినేని రాజశేఖర్, ఇసాక్, గుర్రం మోహన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, అల్లం రవి, రియాజుద్దీన్ తదితరులు ఉన్నారు.

---

# పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

**- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కోండు బానేష్.**

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 20, సూర్య మేజర్ న్యూస్:** మంచిర్యాల జిల్లా భీమిని మండలం అక్కలపల్లి గ్రామంలో గురువారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సాగు చేస్తున్నప్పటికీ ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పేద రైతులకు పట్టా పాసు పుస్తకాలు ఇవ్వలేదని, ఆ భూమి




వారికి జీవన ఆధారమని చెట్టు, పుట్ట, రాయి, రప్ప, గుట్టలు కష్టపడి సాగులోకి తెచ్చుకున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పోడు భూములకు పట్టాలు ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని, ఇంతవరకు ఆ ఊసే లేదని రాష్ట్ర ప్రభుత్వం పోడు భూముల సర్వే సామర్థవంతంగా నిర్వహించి ప్రతి వారికి పట్టా పాసు పుస్తకాలు మంజూరు చేయాలని ఫారెస్ట్ అధికారులు సర్వే పారదర్శకంగా సర్వే నిర్వహించి పేద ప్రజలకు న్యాయం జరిగేటట్లు కృషి చేయాలని, సర్వేలు అక్రమాలు జరిగితే సహించమని పేద రైతులకు న్యాయం జరిగే వరకు అవిశ్రాంత పోరాటాలు నిర్వహిస్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో దుర్గం ఓంకార్ రైతు సంఘం గ్రామ అధ్యక్షులు, దుర్గం రాజేష్ రైతు సంఘం గ్రామ కార్యదర్శి, మల్లయ్య, బాపు, ముంజం బక్కయ్య, చప్పిడి భీమయ్య, ఇప్ప భీమక్క, జాడి పోశం, దుర్గం భీమయ్య, జాడి దేవక్క తదితరులు పాల్గొన్నారు.

---

## ఎల్. ఆర్. ఎస్. దరఖాస్తుల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :** లేఅవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ కొరకు ప్రభుత్వం కల్పించిన ఎల్.ఆర్.ఎస్.-2020 లో వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్లో పట్టణ ప్రణాళిక అధికారులు, నీటిపారుదల, రెవెన్యూ శాఖల



అధికారులతో ఎల్. ఆర్.ఎస్. దరఖాస్తుల పరిశీలన ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల ప్రక్రియను ఫిబ్రవరి 28వ తేదీలోగా పూర్తి చేసే విధంగా అధికారులు పనులను వేగవంతం చేయాలని తెలిపారు. జిల్లాలోని 7 మున్సిపాలిటీలలో 39 వేల 512 దరఖాస్తులు రాగా 9 వేల 500 నిషేధిత భూములుగా గుర్తించడం జరిగిందని, ప్రాథమిక స్థాయిలో రెవెన్యూ, నీటిపారుదల శాఖ పరిధిలో 7 వేల 444 దరఖాస్తులు ఉన్నాయని, 2వ స్థాయిలో పట్టణ ప్రణాళిక విభాగం పరిధిలో 3 వేల 790 దరఖాస్తులు ఉన్నాయని తెలిపారు. 3 వేల 745 ఆమోదించబడగా 130 మంది లబ్ధిదారులు రుసుము చెల్లించడం జరిగిందని, 3 వేల 615 మంది చెల్లించవలసి ఉందని తెలిపారు. మాసాంతంలోగా ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

---

## పురుగులమందులు వాడకం పై రైతులకు అవగాహన సదస్సులు

**మామడ ,ఫిబ్రవరి 20,సూర్య మేజర్ న్యూస్** మామడ మండలం పరిమండల్ గ్రామంలో బుధవారం ఇన్సెక్టిసైడ్స్ ఇండియా లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ప్రొడక్ట్ స్టీవార్డ్ షిప్ డే (పురుగుమందులు పిచికారి చేసేటప్పుడు తీసుకోవలసినటువంటి జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం) నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ సీనియర్ సేల్స్ ఆఫీసర్ సామ గణేష్ రెడ్డి, సేల్స్ ఆఫీసర్ మాణిక్యం వెంకటేష్, సింగడి నర్సింగ్ రెడ్డిలు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఈ రోజు మన దేశ వ్యాప్తంగా ఆయాగ్రామాల్లో ఐ.ఐ.ఎల్. కంపెనీ వారు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గాలికి ఎదురుగా స్ప్రే చేయరాదని, చిన్న పిల్లలతో స్ప్రే చేయించవద్దని, ముఖానికి హెల్మెట్, నోటికి మాస్క్, చేతులకు గ్లౌజులు, కళ్ళ జోడు ధరించాలని, చేతులు మొత్తం ప్యాక్ అయ్యేలా డ్రెస్ ధరించాలన్నారు, తంబాకు గుట్కాలు తినకూడదని, చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కున్నతర్వాతనే ఏదైనా తినటం, త్రాగటం చేయాలన్నారు. మందులు వాడటం వల్ల మనుషులపై, భూమిపై, పంటలపై పడే ప్రభావం గురించి, పురుగుమందు డబ్బాలపై ఉండే ఎరుపు, పసుపుపచ్చ, నీలిరంగు, ఆకుపచ్చ రంగులతో కూడిన ప్రమాదపు ఆవశ్యకతల గురించి క్లుప్తంగా వివరించారు ఈ కార్యక్రమంలో ఇన్సెక్టిసైడ్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ఉద్యోగులు గుడాల.నవీన్, కె.అజయ్ కుమార్, టి.ముత్యంరెడ్డి ,జి.శ్రీకాంత్, బి.నరేష్తో పాటు, గ్రామ రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు కంపెనీ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు రైతులకు చాలా అవసరమని, ప్రభుత్వం ద్వారా ఇలాంటి అవగాహన సదస్సులు ఏర్పాటుచేస్తే రైతులకు ఎంతో మేలు కలుగుతుందని సూచించారు.



### జిల్లాలో సమీకృత గురుకుల పాఠశాల

# ఏర్పాటుకు చర్యలు

### - జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**వాంకిడి ఫిబ్రవరి 20,సూర్య మేజర్ న్యూస్**

విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చేపట్టిన సమీకృత గురుకుల పాఠశాల ఏర్పాటుకు జిల్లాలో తగు చర్యలు తీసుకోవడం



జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లాలోని వాంకిడి మండలం ఇందాని గ్రామంలో సమీకృత గురుకుల పాఠశాల ఏర్పాటు కొరకు ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, వాంకిడి మండల తహసిల్దార్ రియాజ్ అలీలతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ (సమీకృత గురుకుల పాఠశాల) ద్వారా నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో సమీకృత గురుకుల పాఠశాలకు అనువైన స్థలాన్ని గుర్తించడం కోసం పరిశీలించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### అసంక్రమిత వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**దిలావర్పూర్ ,సూర్య మేజర్ న్యూస్**

అసంక్రమిత వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని దిలావర్పూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు ప్రియాంక సూచించారు గురువారం రోజు వివిధ గ్రామాల నుంచి వచ్చిన పలువురికి అసంక్రమిత వ్యాధులైన బిపి డయాబెటిస్ క్యాన్సర్ తదితర వ్యాధుల నిర్ధారణకై వైద్యపరీక్షలు నిర్వహించినట్లు వైద్యురాలు తెలిపారు ఈనెల 30వ తేదీ వరకు అసంక్రమిత వ్యాధుల నిర్ధారణకు పరీక్షలను నిర్వహించనున్నట్లు ఇట్టి అవకాశాన్ని అందరూ సద్వినియోగపరచుకోవాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ దుర్గ భవాని రాజేశ్వర్ ఏఎన్ఎంలు పుష్పలత సౌందర్య ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**భైంసా రూరల్,ఫిబ్రవరి 20,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం మహాగాం గ్రామంలోని ఆచార్య పాఠశాలలో హిందూ సామ్రాజ్య స్థాపకులు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ మధుకర్ మాట్లాడుతూ హైందవ సామ్రాజ్య స్థాపనకు చత్రపతి శివాజీ మహారాజ్ చేసిన సేవలు అనిర్వచనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## రాయదారిలో భారీ అగ్ని ప్రమాదం

### -6నివాస గృహాలు ధ్వంసం -బాధితులకు అండగా ఉంటాం - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**పెంబి, ఫిబ్రవరి 20,సూర్య మేజర్ న్యూస్:**

పెంబి మండలంలోని రాయదారి గ్రామంలో గురువారం విద్యుత్ షాట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగి 6 నివాస గృహాలు ధ్వంసం అయ్యాయి. దీంతో గ్రామ ప్రజల తీవ్ర భయభ్రాంతులకు



గురయ్యారు.భారీగా ఆస్తినష్టం జరిగినట్టు బాధిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటన పై నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పందించి అగ్ని ప్రమాద బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు.ప్రమాద బాధితులకు భోజనం, బస ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ అగ్ని ప్రమాద ఘటన కు సంబంధించిన పూర్తి వివరాలను ప్రభుత్వానికి తెలిపినట్లు పేర్కొన్నారు. బాధితులు ఆందోళన చెందవద్దని తెలిపారు.

### 55 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత

## కాంగ్రెస్ ప్రభుత్వానిదే

### - టిపీసీసీ సెక్రెటరీ రవళి రెడ్డి

**తిర్యాని ఫిబ్రవరి 20 సూర్య మేజర్ న్యూస్**



ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోపే 55 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని టిపీసీసీ సెక్రెటరీ రవళి రెడ్డి అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా గురువారం రోజున తిర్యాని మండలంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ఈనెల 27 తారీకు జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులను, ఉద్యోగులను అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరంలోపే అనేక ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేసిందని పేర్కొన్నారు. సంవత్సరంలోపే 55 వేల ఉద్యోగాలు ఇచ్చి నిరుద్యోగాన్ని రూపుమాపి జాబ్ క్యాలెండర్ను విడుదల చేసిన ఘనత కాంగ్రెస్ కే దక్కుతుందని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ ఎలాగైతే ప్రశ్నించే గొంతుక కావాలని కోరుకున్నారో. ఈసారి కూడా కాంగ్రెస్ అభ్యర్థి అయిన నరేందర్ రెడ్డిని గెలిపిస్తారని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్యామ్ నాయక్ మాట్లాడుతూ నిరుద్యోగుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల ప్రయత్నం చేస్తూనే ఉంటుందని. నిరుద్యోగాన్ని రూపుమాపే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు చేపడుతున్నాడని తెలిపారు. రానున్న పట్టభద్రుల ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం తిర్యాని కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లం వెంకన్న, అంకం గౌరయ్య, రిటైర్డ్ టీచర్ రాంచందర్ టిపీసీసీ సెక్రెటరీ రవళి రెడ్డిని, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్యామ్ నాయక్ ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మేర చందు, బొల్లం మల్లేష్, చేదం కుమార్, బొల్లం దినేష్, బోర్కుంట మహేష్, అంజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### బోథ్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

### - కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్

**నేరడిగొండ ఫిబ్రవరి 20 సూర్య మేజర్ న్యూస్ :**

బోథ్ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ అన్నారు. గురువారం మండలంలోని స్థానిక సాయి నగర్ కాలనీలోని హనుమాన్ ఆలయంలో గురువారం నిర్వహించిన హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కాలనీవాసుల ఐక్యత అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సన్మానించారు. స్థానిక సామాజిక కార్యకర్త సొసైటీ డైరెక్టర్ చట్ల ఉమేష్ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### వివాహానికి పది వేల రూపాయలు కానుక అందజేత

**జైనూర్ ఫిబ్రవరి 20 సూర్య మేజర్ న్యూస్**

నిరుపేద ప్రజలకు సహాయం చేయడంలోనే సంతృప్తి ఉంటుందని లింగాపూర్ మండలం రెహమాన్ ఫౌండేషన్ సభ్యులు జాటోత్ దవిత్ కుమార్ అన్నారు. ఆసిఫాబాద్ నియోజకవర్గం లింగాపూర్ మండల కేంద్రానికి చెందిన నిరుపేద దంపతులు జాధవ్ సీతాబాయి జాధవ్ మోహన్ కూమార్తె యాదేశ్వరి రాథోడ్ పవన్ కుమార్ వివాహానికి రెహమాన్ ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ రెహమాన్ జిలానీ సహకారంతో ఫౌండేషన్ సభ్యులు జాటోత్ దవిత్ కుమార్ చేతుల మీదుగా ఆడబిడ్డ పెండ్లికి కానుకగా పది వేల రూపాయలు పెద్దల సమక్షంలో గురువారం ఆడబిడ్డ తల్లికి అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ జంట కలకాలం ఆయురారోగ్యాలు, అష్టఐశ్వర్యాలతో ఉంటూ ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా ఉండాలని దీవించారు. నిరుపేద ఆడబిడ్డ వివాహ కార్యక్రమానికి సాయం చేయాలనే మానవతా దృక్పథంతో పెండ్లి కూతురు తల్లికి ఆర్థిక సాయం అందించడం జరిగిందని రెహమాన్ ఫౌండేషన్ సభ్యులు జాటోత్ దవిత్ కుమార్ తెలిపారు. ఆడపిల్లల పెళ్లిళ్లు తల్లిదండ్రులకు భారం కాకుండా సోమత ఉన్న ప్రతి ఒక్కరు పేద కుటుంబాలకు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు తన వంతు సహకారం అందించడం ఎంతో సంతోషంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రెహమాన్ ఫౌండేషన్ సభ్యులు జాధవ్ సుశీల్, జాధవ్ మారుతి పండు, జాధవ్ ప్రవీణ్, జాధవ్ నవీన్, చవాన్ కృష్ణ, వెంకటేష్, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ కమిషనర్ ను సన్మానించిన ఆర్పిఐ(ఎ) నాయకులు

**మందమర్రి, ఫిబ్రవరి 20, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పట్టణ పురపాలక సంఘం కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తుంగపిండి రాజలింగును రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎ) నాయకులు పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మందమర్రి పట్టణ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను ముమ్మరంగా చేపట్టి, పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్పిఐ (ఎ) పార్టీ జిల్లా అధ్యక్షుడు గుడికందుల తిరుపతి, జిల్లా ఇంచార్జ్ పులిపాక శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గరిగే వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎండి యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

### షాట్ పుట్‌లో సంపత్‌కు కంచు పతకం

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 20, సూర్య మేజర్ న్యూస్:**

ఉస్మానియా యూనివర్సిటీ క్రీడా మైదానంలో ఈనెల 18వ తేదీ నుండి 19 తేదీ వరకు నిర్వహించిన రాష్ట్ర స్థాయి యూత్ అథ్లెటిక్స్ క్రీడా పోటీలలో మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం నాగంపేట గ్రామానికి చెందిన ఈర్ల సంపత్ రాష్ట్రస్థాయిలో సత్తా చాటి పురుషుల విభాగంలో పతకం సాధించాడని కోచ్ సల్వాల సంతోష్ యాదవ్ తెలిపారు. షాట్ పుట్ లో సంపత్ కంచు పతకం సాధించాడని ఆయన తెలిపారు. మంచిర్యాల జిల్లా అథ్లెటిక్స్ కార్యదర్శి ఈ మారయ్య మాట్లాడుతూ యువతకు క్రీడలు ఆరోగ్యాన్ని ప్రసాదిస్తూ రానున్న కాలంలో క్రీడల పట్ల మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని అన్నారు. కోచ్ సంతోష్ యాదవ్ ను, అథ్లెట్ సంపత్ ను అభినందించారు.

### ఆదివాసి సేన నూతన జిల్లా కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

**గుడిహత్నూర్ ఫిబ్రవరి 20 మేజర్ సూర్య న్యూస్ :**

గుడిహత్నూర్ మండల కేంద్రంలో ఆదివాసి సేన ఆదిలాబాద్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంను గురువారం ఆదివాసి సేన ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రాయిసిడం జంగు పటేల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదివాసీ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 2వ తేదిన గుడిహత్నూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఆదివాసి సేన జిల్లా క్యాంపు కార్యాలయ ప్రారంభోత్స కార్యక్రమానికి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసి గ్రామ పటేళ్లు, గోండ్వన రాయి సెంటర్ సార్మేడిలు, ఆదివాసి సేన కుటుంబ సభ్యులు, వివిధ ఆదివాసి సంఘాల నాయకులు, ఆదివాసి తోమ్మిది తెగల నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సేన ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రాయిసిడం జంగు పటేల్, ఆదివాసి సేన ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోడషం లక్ష్మణ్, ఆదివాసి సేన వివిధ మండలాల అధ్యక్షులు మేస్రం సుదర్శన్ (ఇంద్రవెల్లి) సేడ్మకి కాశీరాం (ఇంద్రవెల్లి), ఉయిక శ్యాంరావు (గుడిహత్నూర్), నైతం తుకారాం (తాంసి), ఉయిక ధర్మారావు (భీంపూర్), సిడం గజేంధర్ (బోథ్), పెందోర్ చందు(ఆదిలాబాద్) తోడషం జాలింషావ్(ఆదిలాబాద్) మడవి హన్మంతరావు(బోథ్) కోవ కాశీనాథ్ (నేరడిగొండ) వెర్మడ కృష్ణ కుమార్ (ఆదిలాబాద్) మర్సకోల సుధాకర్ (ఆదిలాబాద్) మడవి రాము (గుడిహత్నూర్) తదితరులు పాల్గొన్నారు.

### పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించిన సత్యనారాయణ గౌడ్

**సోన్, ఫిబ్రవరి 20 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని సిద్దుల కుంట కద్గాల్ గ్రామాలలో పలువురు బాధిత కుటుంబాలను మండల బిజెపి నాయకుడు వి సత్యనారాయణ గౌడ్ పరామర్శించారు. సిద్దిలకుంట గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ గంగారెడ్డి తండ్రి కృష్ణారెడ్డి మృతి చెందారు. కద్గాల్ గ్రామంలో రమేష్ తండ్రి బర్మ చిన్నన్న మృతి చెందారు. వారి వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి తన సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట మాజీ సర్పంచులు లింగారెడ్డి, సాయన్న, మహిపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి,నర్సారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు బర్మ రాజ నరసయ్య, మాజీ ఉపసర్పంచ్ భీమేష్, నాయకులు భూమేష్, రమణ, గంగాధర్ తదితరులు ఉన్నారు.

